

ఎన్ని పిడి యాక్ట్‌లు పెట్టిన ఉద్యమం ఆగదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసురావు

విశాలాంధ్ర-ఎస్.రాయవరం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని పిడి యాక్ట్‌లు పెట్టిన ఉద్యమం ఆగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసురావు అన్నారు.సోమవారం అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరంలో స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ...నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసే మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం సమస్యల కోసం పోరాటం చేసే వ్యక్తులపైన కేసులు పెట్టి బయపెట్టడం కోసం ప్రయత్నం చేసిన పోరాటాలు చేస్తామని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బల్క్ డ్రగ్ పరిశ్రమ ఏర్పాటు చేయమని

తరువాత ఇటువంటి యాక్ట్‌లు నమోదు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు.కొత్తగా ఏర్పాటు చేసే రెవిన్యూ డివిజన్ కంపెనీ వారు పనులు కోసం ఏర్పాటు చేసున్నారని విమ్మర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ,హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించాలని డిమాండ్ చేశారు.అయితే రాష్ట్రంలో మాత్రం ఉద్యమాలు ఆగవని గుర్తుంచుకోవాని అన్నారు.

సిపిఐ నాయకురాలు బూసి పరమేశ్వరి గృహ నిర్బంధం

విశాలాంధ్ర-పరవాడ: సిపిఎం నాయకుడు ఎమ్. అప్పలరాజుపై పెట్టిన పిడి యాక్ట్ ఎత్తివేసి జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వామపక్షాలు తలపెట్టిన నక్కపల్లి బంద్ కు వెళ్లకుండా అనకాపల్లి జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యురాలు బూసి పరమేశ్వరిని పరవాడ పోలీసులు గ ృహనిర్బంధం చేసారు. బంద్ లో పాల్గొనకుండా అడ్డుకున్నారు. ప్రజాస్వామ్యం బద్దంగా జరిగే నిరసనలను పోలీసు బలగాలతో నిర్బంధించే ప్రభుత్వ విధానాన్ని పరమేశ్వరి తప్పు పట్టారు. అప్పలరాజుపై పెట్టిన కేసులు రద్దు చేసి వెంటనే జైలు నుండి విడుదల చేయాలని పరమేశ్వరి డిమాండ్ చేశారు. కాగా పరమేశ్వరి గ ృహ నిర్బంధాన్ని పరవాడ మహిళా సమాఖ్య నాయకులు కె.లక్ష్మీ, బి.తులసి, సుగుణ పూర్తి, బి రమణమ్మ ఖండించారు

అడవిఅగ్రహారంలో జనసేనపార్టీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-చీడికాడ : మండలంలోని అడవిఅగ్రహారం గ్రామంలో మాడుగుల నియోజవర్గం జనసేనపార్టీ ఆత్మీయ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు జి వి మూర్తి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎర్పాటు చేశారు ఈ సమావేశంలో అగ్రహారం జనసేన పార్టీ తీర్మానంతో గ్రామ అధ్యక్షుడిగా పడాల కొండలరావు ప్రధాన కార్యదర్శిగా గంటా రాము కార్యదర్శులుగా ధారబోయిన గణేష్ దాలిబోయిన మారయ్య నాగులపల్లి మణికంత మైచర్ల చిన్న లను నియమించారు ఈ కార్యక్రమంలో అగ్రహారం గ్రామ జనసేన నాయకులు బైలపూడి ఉపసర్పంచ్ గుమ్మడి సంతోష్ పాల్గొన్నారు

రబి పంటకు యూరియా సరఫరా

విశాలాంధ్ర-కె.కోటపాడు : రబి కి అవసరమైన యూరియా ను అందుబాటులో తీసుకువస్తున్నామని మండల వ్యవసాయాధికారి సోమ్ శేఖర్ తెలిపారు . ఇప్పటివరకు కె కోటపాడు మండలానికి 990 మెట్రిక్ టన్నుల యూరియా ను సరఫరా చేశామని, మరో 48 మెట్రిక్ టన్నుల యూరియా ఒకటి రెండు రోజులలో కోపెరేటివ్ సొసైటీ ల ద్వారా చౌడువాడ, కె కోటపాడు కు అందిస్తున్నామని తెలిపారు. 2025 ఖరీఫ్‌లో వేసిన వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని సరాసరి ఎకరానికి 27 నుంచి 28 బస్తాలు పంట కోత ప్రయోగాల ద్వారా గమనించామని అన్నారు . ఇప్పటివరకు 2950 మెట్రిక్ టన్నులు రైతుల ద్వారా ధాన్యం కొనుగోలు జరిగిందని, రైతుల ఖాతాలో ధాన్యం డబ్బులు జమఅవుతున్నాయని చెప్పారు. అలాగే రబి రెండో పంట కాలానికి కూడా మరల ఈ పంట (డిజిటల్ క్రాప్ సర్వే) ను మొదలు పెట్టామని పంట వేసిన ప్రతి రైతు ఈ పంట ను నమోదు చేసుకోవాలని రైతులను కోరారు .

విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకునేందుకు సోలార్ ఎనర్జీ వినియోగం తప్పనిసరి

ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామకృష

విశాలాంధ్ర-సబ్బవరం : విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకునేందుకు సోలార్ ఎనర్జీ వినియోగం తప్పనిసరి అని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామక ృష? అన్నారు. మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ ఆఫీసు ఆవరణలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకునేందుకు సోలార్ ఎనర్జీ ప్రత్యామ్నాయమని భావించాలన్నారు. గ ృహ వినియోగదారులకు మాత్రమే వర్తించే ఇటువంటి పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వాల్‌పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ సబ్బవరం సెక్షన్ కార్యాలయం ఏడీఈ సురేష్, ఏఈలు దుర్గాప్రసాద్, నాయుడు, సర్పంచ్ డి. ప్రసాదరావు, ఉపసర్పంచ్ యం లక్ష్మణరావు, వార్డు సభ్యులు పల్లా తాతారావు,కొల్లి కృష? తదితరులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాంబిల్లి టిడిపి నాయకులు

విశాలాంధ్ర-రాంబిల్లి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ని గాజువాకలో వారి క్యాంపు కార్యాలయంలో రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగిందని తెలిపారు. దీనిపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలతో సీడీపీఓ సమావేశం

విశాలాంధ్ర-రోలుగుంట: ఐసీడీఎస్ రావికమతం ప్రాజెక్ట్ పరిధిలోని రోలుగుంట అంగన్వాడీ కార్యకర్తలతో సీడీపీఓ మంగతాయారు సమావేశం నిర్వహించారు. ఈ నెల 16వ తేదీన ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన 5జీ స్మార్ట్ మొబైళ్ల వినియోగం, పనితీరు, డేటా నమోదు ప్రక్రియలపై సమీక్షించారు.మొబైళ్ల పనితీరుపై కార్యకర్తల నుంచి వివరాలు సేకరించి, ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే అధికారుల ద ృష్టికి తీసుకురావాలని సూచించారు. సర్వర్ సమస్యల కారణంగా మొబైళ్లు తరచూ మొరాయిస్తున్నాయనే అపోహలను నమ్మవద్దని తెలిపారు. సీడీపీఓకు సంబంధించిన సమాచారం సక్రమంగా నమోదు చేయాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులను సమర్థంగా నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కేలం చంద్రశేఖర్

విశాలాంధ్ర-అనకాపల్లి: అనకాపల్లి పదవ అదనపు జిల్లా , సెషన్స్ జడ్జ్ కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సీనియర్ న్యాయవాది కేలం చంద్రశేఖర్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సివిల్ , క్రిమినల్ కేసుల నిర్వహణలో 22 ఏళ్ల పాటు సుదీర్ఘ అనుభవమున్న కేలం చంద్రశేఖర్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించడం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

సిపిఐ,సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు తగదు

సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర-అనకాపల్లి: బల్క్ డ్రగ్ పార్క్ ఉద్యమంలో పాల్గొన్నందుకు పీడీ యాక్ట్ పెట్టి ఎం. అప్పలరాజును అరెస్టు చేయడం సరైంది కాదని నక్కపల్లి అడ్డరోడ్డు బంద్ కార్యక్రమం లో పాల్గొనకుండా ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో వామపక్షాలు గొంతుకను నొక్కేయడమే కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు అరెస్టులకు నిరసనగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ. పీడి యాక్ట్ ఎత్తివేసి ఎం అప్పలరాజును విడుదల చేసే వరకు వామపక్ష పార్టీలు ఐక్యంగా పోరాడుతాయని దొరబాబు తెలిపారు. భవిష్యత్తులో అభ్యుదయవాదులు పౌర సంఘాల నేతలను కలుపుకొని మరింత పదునైన ఉద్యమాల నిర్వహిస్తామని తెలిపారు. రైతులు, నిర్వాసితులకు చట్ట రీత్యా ఇవ్వవలసిన పరిహారం ఇవ్వకుండా జాప్యం చేస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తే కమ్యూనిస్టులపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు అన్నారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా రైతు కార్మికుల పక్షాన రాజీలేని పోరాటం నిర్వహిస్తామని దొరబాబు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం కమ్యూనిస్టులపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సరైనది కాదని దొరబాబు ప్రభుత్వానికి హితావు పలికారు.

పిడి యాక్ట్ చట్టాన్ని రద్దు చేసి బే షరత్తుగా విడుదల చేయాలి : వామనమూర్తి

విశాలాంధ్ర-రావికమతం : అనకాపల్లి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు పై ప్రభుత్వం పెట్టిన పిడి యాక్ట్ చట్టాన్ని రద్దు చేసి బే షరత్తుగా విడుదల చేయాలని ఆంధ్రప్ర దేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వర్క ర్స్ పెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వామనమూర్తి డిమాండ్ చేసారు. సోమ వారం రావికమతం మండలం కొత్తకోట లో స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ. సముద్ర తీర ప్రాంతంలో మత్స్యకారులకు ఉపాధి లేకుండా చేసే ప్రభుత్వ విధానా లను నిలదీసినం దుకు అలాంటి ఉద్యమ కారు లపై పీడీ యాక్ట్ చట్టాన్ని పెట్టడం దుర్మార్గం అన్నారు. అప్పలరాజు అరెస్టును ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాక అప్పలరాజు అరెస్ట్ ను నిరసిస్తూ ఎస్ రాయవరం, నక్కపల్లి మండలలో చేపట్టిన బంద్ ను జయప్రదం చేయాలని కోరిన సిపిఎం జిల్లా కార్యద ర్శి కె. లోకనాథం తో పాటు సహాయ కార్యదర్శి జి. కోటేశ్వరరావును కూడా అరెస్ట్ చేయడం దుర్మార్గం అన్నారు. వారిని కూడా తక్షణమే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్ట్ లతో ప్రజా ఉద్యమాలు ఆపడం మంచిది కాదని ఆయన హితువు పలికారు. ప్రభుత్వం తక్షణమే అప్పల రాజు ఇతర నాయకులపై పెట్టిన కేసు లను ఉప సంహారించుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసారు. పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజా స్వామి వాదులు ఖండించాలని వామన మూర్తి పిలుపును ఇచ్చారు..

ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వర్కర్స్ పెడరేషన్ సమావేశాన్ని జయప్రదం చేయండి.

2026 జనవరి 10 న విజయవాడ లోని గొల్లపూడి ఏ ఐ టి యు సి హల్ లో నిర్వహించే రాష్ట్ర ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వర్కర్స్ పెడరేషన్ రాష్ట్ర సమితి ఆధ్వ ర్యంలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర పెడరేషన్ కార్యదర్శి జి. వామన మూర్తి కోరారు. సోమవారం మండలం లో కొత్తకోట శ్రీ శాంతి ఆటో యూనియన్ సభ్యలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లో మోటార్ రంగం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తూ విధానాలు ఖండిస్తూ పలు అంశాలను చర్చించుటకు మరియు గత సమావేశం లో తీసుకున్న నిర?యాలు, అమలు తీరు పై రాష్ట్ర సమితి బాద్యులు రాజారెడ్డి తదితరులు హాజరుకానున్నారని వామన మూర్తి తెలిపారు..

భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కారం

కలెక్టరు విజయకృష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి (కలెక్టరేట్): భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కి ృష?న్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కి ృష?న్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ. ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ముందస్తు అరెస్టులు అన్యాయం

సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు

విశాలాంధ్ర-పాయకరావుపేట : సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజుపై పిడి చట్టం ప్రయోగించి, అరెస్టు చేయటం దారణమని, అరెస్టుకు నిరసనగా ఆందోళనకు వెళ్తున్న తనను పోలీసులు ముందస్తు అరెస్టు చేయటం అన్యాయమని సిపిఐ పాయక రావుపేట మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను పి.డి.చట్టం ప్రకారం అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. సిపిఎం నేత అప్పలరాజు పై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అప్పలరాజు అరెస్ట్ కు ఇచ్చిన ఆర్డర్ లో 2013 మే నుండి 2025 డిసెంబర్ 10 వరకు మొత్తం 19 కేసుల్లో నిందితుడిగా పేర్కొన్నారని, కానీ ఇందులో రెండు కేసులు నిర్దోషిగా తేల్చగా, 12 కేసులు మూసివేశారని గుర్తు చేశారు. దర్యాప్తులో ఉన్న కేసులు 151 సెక్షన్ కేసులు అన్నారు. బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేసేందుకే పి.డి.చట్టాన్ని ఉపయోగించారని అన్నారు. భూసేకరణకు అడ్డుకునేందుకు వచ్చిన వారిపై పి.డి.యాక్టు ప్రయోగించమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన వెంటనే జిల్లా కలెక్టర్ అప్పలరాజు పై పిడి చట్టం ప్రయోగించడం ద్వారా కలెక్టర్ కు ఉన్న స్వామి భక్తి తెలియజేస్తుందని విమర్శించారు.

వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

నాతవరం ఎస్సై ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు ఎంపికలు

మాదక ద్రవ్యాలమత్తులోకి దిగవద్దు....తాండవ చైర్మన్

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం మండలం కేంద్రంలో సోమవారం నాతవరం ఎస్ఐ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో మండల నాయకులు , విద్యార్థులు మానవహారం గా ఏర్పడి మాదక ద్రవ్యాలు వినియోగంపై మాట్లాడి,ప్రభుత్వం చేపడుతున్న చర్యలు మీద తెలియజేయడం జరిగింది.అనంతరం పోలీస్ మైత్రి గ్రౌండ్ నందు నాతవరం ఎస్ఐ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన స్కూల్ పిల్లల ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. తాండవ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయి స్తాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు ద్వారా మండల స్థాయి పిల్లల కు కోచింగ్ అందించి, ప్రతి ఒక్కరు జాతీయ రాష్ట్రస్థాయిలో ఎంపికలుకు ముందుండాలని ఆకాంక్షించినందుకు నాతవరం సబ్ ఇన్స్పెక్టర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నర్సీపట్నం జనసేన నియోజకవర్గం సూర్యచంద్ర మాట్లాడుతూ మండలంలో చెడు మార్గంలో నడిచే యువత ప్రతి ఒక్కరికి కౌన్సిలింగ్ చేయాలని, అదేవిధంగా మా పార్టీ కార్యకర్తలైన సరే తప్పు చేస్తే ఎవర్ని క్షమించవద్దని, మాదక ద్రవ్యాల పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ముందుండి నడిపిస్తున్న నాతవరం సబ్ ఇన్స్పెక్టర్ను అభినందించడం జరిగింది. మాదకద్రవ్యాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ క ృషా?రావు, పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మహాలక్ష్మి, సింగంపల్లి సన్యాసి దేముడు, మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు సాయి, యువ నాయకుడు శెట్టి లోవ పలువురు నాయకులు, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్పీ తుహిన్ సిన్హాను కలిసిన నూతన స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ

విశాలాంధ్ర-అనకాపల్లి: అనకాపల్లి జిల్లా నూతన స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి.ఆర్.ఆర్. మోహన్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా ను మర్యాద ూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కి ఆయన పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్ కు జిల్లాపై గతంలో పనిచేసిన అనుభవం ఉండటం విశేషం. ఆయన గతంలో నర్సీపట్నం సబ్ డివిజన్‌లో సేవలు అందించడం వల్ల స్థానిక భౌగోళిక పరిస్థితులు , శాంతిభద్రతల అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారు. ఈ భేటీ సందర్భంగా ఎస్పీ నూతన డీఎస్పీకి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా నిఘావ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా ముందస్తు సమాచార సేకరణలో ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లాలోని సున్నితమైన అంశాలపై నిరంతరం దృష్టి సారిస్తూ, పోలీసు యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు నడిపించాలని స్పష్టం చేశారు.

చట్టపరమైన ఇబ్బంది లేని సమస్యలు నూటికి నూరు శాతం పరిష్కారం కావాలి

కశింకోట గ్రామంలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

ఎ,విశాలాంధ్ర, కశింకోట: మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామక ృష? కశింకోట గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని కశింకోట గ్రామంలో ప్రజాదర్బార్‌లో 185 మంది ప్రజలు దరఖాస్తు చేసుకుని తమ సమస్యలను వివరించడమే కాకుండా వివిధ రంగాలకు చెందినవారు కూడా తమ సమస్యలను వివరించేందుకు ఉదయాన్నే తరలి వచ్చారు. ప్రజల సమస్యలు వింటూనే వాటి పరిష్కారానికి తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే కొణతాల రామక ృష? సత్వర చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చట్టపరమైన ఇబ్బంది లేని సమస్యలు నూటికి నూరు శాతం పరిష్కారం కావాలన్నారు. ప్రజా దర్బార్ లో 60శాతం రెవెన్యూ సమస్యలు రావడం జరిగిందన్నారు.గ్రామాలలో విఆర్ఓలు ఉండి దరఖాస్తు దారులు సమస్యలు

పరిష్కారానికి అధికారులు క ృషి చేయాలన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకులు ప్రజా సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యపరిచారని విమర్శించారు. అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అర్హత ఉన్న వారికి కొత్త పెన్షన్లు, నివాస గ ృహాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మండల తహసిల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో చంద్రశేఖర్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రజాదర్బార్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల పథకంలో ఉచితంగా గ్యాస్ పంపిణీ

స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు

విశాలాంధ్ర-చోడవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉజ్వల పథకంలో అర్హులైన 40 మంది లబ్ధిదారులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు చేతుల మీదుగా ఉచిత గ్యాస్ పంపిణీ చేశారు. కొత్తగా దరఖాస్తు చేసిన వారికి, ఇదివరలో ఎటువంటి గ్యాస్ కనెక్షన్ లేని వారికి ప్రభుత్వ పథకం వర్తిస్తుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రజలందరికీ గ్యాస్ పంపిణీ సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పుష్పల గ్యాస్ ఏజెన్సీస్ డీలర్ కె.వి.ఎస్.గుప్తా (విజయ్ బాబు), సింహాద్రి సాయి దుర్గా ఏజెన్సీస్ డీలర్ వేచలపు సన్యాసినాయుడు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నపాలెంలో సమగ్ర సర్వే జరపాలి....

అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న పాలకులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు

ఏ.పి.రైతు సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం మండలం లోని వెంకన్నపాలెం గ్రామంలో అక్రమంగా ప్రభుత్వ భూములు, వాగులు, పంట కాలవలు కొండ పోరంబోకులు, చెరువులు, కొండలను ... కొంతమంది బడా బాబులు ఆక్రమిస్తు న్నారని, దీనిపై సమగ్ర సర్వే జరిపి విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక, కర్షక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ అధికార టీడీపీ, కూటమి నాయకుల అండ దండలతో బడాబాబులు దర్జాగా భూ కబ్జాలు చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఆక్రమణ దారులకు కొమ్ము కాస్తూ నిరంతరం మైనింగ్ మాఫియా అనుసంధానంలో నడుస్తూ కొండలను పిండి చేస్తూ దోచుకు తింటున్నారని, దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించట్లేదన్నారు. ప్రభుత్వం తలపెట్టిన రీసర్వే చేసి ప్రభుత్వ భూములు, చెరువులను, పంట కాలవలు, వాగుల్ని, కొండ పోరంబోకు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రీ సర్వేలో ఆక్రమణలు గుర్తించి, హద్దుల్ని నిర?యించి.... ప్రభుత్వ భూముల్ని, చెరువులు, కొండల్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రైతు సంఘాలు ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సోమిరెడ్డి నాయుడు, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు రొంగలి దేవుడు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీజీఓఎస్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా చైర్ పర్సన్ గా యడ్ల స్వర్ణలత ఎన్నిక

విశాలాంధ్ర-సబ్బవరం: ఏపీఎన్జిజి ఓఎస్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా చైర్ పర్సన్ గా సబ్బవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యడ్ల స్వర్ణలత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఏపీఎన్జిజిఓఎస్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖలు బలపరిచి ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన వారికి ఒమ్మి చేయకుండా శక్తివంతన లేకుండా ఏపీఎన్జిజిఓఎస్ సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.

ఫైర్, జిల్లా పోలీసు రైల్వే అధికారులు తక్షణమే స్పందించడంతో ప్రమాద తీవ్రత తగ్గింది : ఎస్పీ

విశాలాంధ్ర-ఎలమంచిలి: విశాఖ జిల్లా దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే టాటా-ఎర్నాకుళం (18189) ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 12.45 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. నర్సింగబిల్లి వద్ద బీ1 ఏసీ బోగీలో మంటలు చెలరేగి, పక్కనే ఉన్న ఎం2 బోగీకి కూడా వ్యాపించాయి.

ఎలమంచిలి సమీపంలోని పాయింట్ వద్ద లోకో పైలట్లు మంటలను గుర్తించి వెంటనే రైలును స్టేషన్‌లో నిలిపివేశారు. అదే సమయంలో అగ్ని ప్రమాద వార్త తెలిసిన వెంటనే అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బందిని పోలీసు బ ృందాలను ఘటనా స్థలికి పంపారు.అనకాపల్లి, ఎలమంచిలి, నక్కపల్లి ప్రాంతాల నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది సుమారు 2 గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. దురద ృష్టవశాత్తు బీ1 బోగీలో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్ (70) అనే వ ృద్ధుడు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది. మిగిలిన ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ.. "ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసు , ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించడం వల్ల మంటలు మిగతా బోగీలకు వ్యాపించకుండా అడ్డుకోగలిగాము. బీ1 బోగీలో ఒకరు మరణించడం బాధాకరం. ప్రయాణికుల బంధువులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, మిగిలిన వారందరూ సురక్షితంగా ఉన్నారు. ఎఫ్ఎస్ఎల్ బ ృందాలు , రైల్వే సేఫ్టీ అధికారులు ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు."ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయక చర్యలను జిల్లా యంత్రాంగం , రైల్వే శాఖ సమన్వయంతో పనిచేసాయి అన్నారు.

రైతులకు అందుబాటులో 122 మెట్రిక్ టన్నుల యూరియా

విశాలాంధ్ర-పాయకరావుపేట: వ్యవసాయ శాఖ పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల, మాకవరపాలెం, నాతవరం మండలాల్లోని రైతు సేవా కేంద్రాల్లో 122 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కే.ఉమా ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో 5,248 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఆదినారాయణ, ఏఈఓ నాగమణి ,ఆర్ ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీ అభివృద్ధికి ఉపయోగించుకునే అవకాశం కల్పించాలి

వైసిపి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు

విశాలాంధ్ర-పాయకరావుపేట : కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితీల అభివ ృద్ధికి ఉపయోగించుకునే అవకాశం కల్పించాలని మండలంలోని వైసిపి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు డిమాండ్ చేశారు. వైసీపీ పాయకరావుపేట మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావుతో వైసిపి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కలిసి ఎంపీడీవో విజయలక్ష్మిని 15వ ఆర్థిక సంఘం నిధులకు విషయమై చర్చించారు. పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామాభివ ృద్ధికి ఖర్చు చేసేందుకు వీలు లేదంటూ పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారని తెలిపారు. పంచాయితీ పాలకవర్గాల పదవీకాలం పూర్తయ్యే సమయంలో ప్రభుత్వం, అధికారులు ఇటువంటి నిర?యం తీసుకోవడం సరికాదన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామాభివ ృద్ధికి ఖర్చు చేయకూడదని ప్రభుత్వం నుంచి ఏమైనా ఉత్తర్వులు వచ్చాయా అని ప్రశ్నించారు. సుమారు ఐదేళ్లపాటు ప్రజల కోసం పనిచేసిన తాము, పదవీకాలం పూర్తయ్య సమయంలో గ్రామాభివ ృద్ధి పనులు చేయకపోతే ప్రజల్లో వ్యతిరేకత భావం ఉంటుందని వాపోయారు. ఈ సందర్భేగా ఎంపీడీవో పి.విజయలక్ష్మి మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాలలో ప్రజారోగ్యం (పారిశుద్ధ్యం, తాగునీరు) కు మాత్రమే ఖర్చు చేయాలని అధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం, కేశవరం, ఈదటం గ్రామాల సర్పంచులు పన్నీరు పాపారావు, మేడిశెట్టి రామ గోవిందు, పిర్ల రమణ, మూసాహెబ్ పేట, సత్యవరం, పాల్తేరు, శ్రీరాంపురం ఎంపీటీసీలు కొంతం నరేష్ (దివాణం), తమర్సి సత్యనారాయణ, ఇసరపు సత్యనారాయణ, పులగల రాఘవ, వైసీపీ నాయకులు వంగలపూడి రామారావు, చేపల తాతాజీ, పందిరి ధర్మాజీ, తూము రాజుబాబు, గారా చక్రవర్తి, గంపల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ వి ఎం గొడౌను తనిఖీ

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఇ వి ఎం గొడౌను ను జిల్లా కలెక్టరు , జిల్లా ఎన్నికల అధికారి విజయ కి ృష?న్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం తనిఖీచేసారు. గొడౌను త్రైమాసిక తనిఖీలలో భాగంగా గొడౌను లో భద్రపరచిన ఇవిఎం మెషీన్లను, సి.సి. కెమెరాలు, అగ్నిమాపక పరికరాలను, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు.ఈ కార్యకమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి. నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి. శ్రీనివాసరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉగ్గిన అప్పారావు, ఐఎన్ సి ప్రతినిధి మీసాల సుబ్బన్న, జనసేన పార్టీ ప్రతినిధి డి.వేణుగోపాల కిరణ్, బి.ఎస్.పి. ప్రతినిధి జి. సూరిబాబు, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

తోటాడ పంచాయతీ పరిధిలో వీధి దీపాల ఏర్పాటు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని తోటాడ పంచాయతీ గ్రామాల్లో సంక్రాంతి నాటికి పూర్తి స్థాయిలో వీధి దీపాల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు తెలిపారు.ఈ మేరకు గవర్ల అనకాపల్లి గ్రామంలో వీధి దీపాల ఏర్పాటును దగ్గరుండి పరిశీలించారు.సంక్రాంతి పండుగతో పాటు తీర్థాలు(పరస) జరుగుతున్న నేపథ్యంలో అన్ని స్తంభాలను దీపాలను అమర్చుతున్నట్లు తెలిపారు.రెండు గ్రామాల్లో సీసీ రోడ్లు,కాలువల నిర్మాణం దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు.గడిచిన నాలుగేళ్ళలో ఎనలేని అభివ ృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇందుకు సహకరించిన పంచాయతీ గ్రామాల ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి,వార్డు సభ్యుడు రాపేటి పరమేష్,గౌరీ సంఘం అధ్యక్షుడు పొలమరశెట్టి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదికలో 60 ఫిర్యాదులు

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 60 ఫిర్యాదులను స్వీకరించినట్లు ఎస్పీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వాటిలో భూ తగాదాలు-34,కుటుంబ కలహాలు ం 3, మోసపూరిత వ్యవహారాలు 3,ఇతర విభాగాలకు చెందినవి %--% 20. అని తెలిపారు. ఈ సందర్భేగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ"ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి. 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలి," అని స్పష్టం చేశారు. ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారు," అని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ సమస్యలపై త్వరలో కార్యాచరణ...

బీసీవై అధినేత బోడె రామచంద్ర యాదవ్...

విశాలాంధ్ర-చోడవరం : సహకార రంగంలో లాభాల బాటలో నడిచే చోడవరం సహకార చెక్కర కర్మాగారంలో కార్మికులు, కర్షకుల సమస్యలపై త్వరలోనే కార్యాచరణ చేయనున్నట్లు బిసివై అధినేత బోడె రామచంద్ర యాదవ్, కార్మిక సంఘం నాయకుడు కె.వి.భాస్కరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. టిడిపి మంత్రి, అనకాపల్లి ఎంపీ, చోడవరం మాడుగుల ఎమ్మెల్యేల హామీలను నమ్ముకొని చెరకు పంట సాగు చేసిన రైతులు, గత 20 - 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను మోసం చేసి ఈ ఏడాది చెరుకుగాను గాక జరపకుండా చేతులెత్తేసారని తెలిపారు. ఫ్యాక్టరీలో అవినీతి చర్యల కారణంగా గత సీజన్ లో చెరుకు సరఫరా చేసిన రైతులకు సుమారు 30 కోట్ల రూపాయలు, కార్మికులకు సుమారు 8 కోట్ల రూపాయలు బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, పాలకుల అసమర్ధత కారణంగా ఈ ఏడాది పండిన చెరుకును ప్రైవేట్ ఫ్యాక్టరీకి తక్కువ ధరకు బలవంతంగా తరలిస్తున్నారని తెలిపారు. అధికారులు, పాలకుల చర్యలను నిరసిస్తూ ఈనెల 29న అఖిల పక్షాలతో కలిసి ... భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో చేయబోయే ఆందోళనలకు, ప్రభుత్వ అనుమతులు ఇవ్వకపోవడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం నిర?యాన్ని గౌరవించి చెరకు రైతులు, కార్మికుల సమస్యలపై బీసీవై పార్టీ తరపున పోరాటాన్ని కొనసాగించి..., బకాయిలు చెల్లింపుల కోసం, ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభం అయ్యేలాగా క ృషి చేస్తామని తెలిపారు.

వాహనాలపై ట్రాఫిక్ డేగ కన్ను- సబ్బవరం సిఐ జి.రామచంద్రరావు

విశాలాంధ్ర-సబ్బవరం: ఇకపై వాహనదారులు రోడ్డుపై వాహనాలపై ప్రయాణించినప్పుడు పోలీసులను చూసి తప్పించుకోవడం సాధ్యం కాదని సబ్బవరం సిఐ జి. రామచంద్రరావు తెలిపారు. ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లిలో కొత్తగా ఎఎన్ పిఆర్ కెమెరాలు స్టార్ట్ అను కార్యక్రమాన్ని ట్రాఫిక్ లో ప్రమాదాలు నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా కేంద్రం తో పాటు జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో వాహనాలు దారులు పోలీసులను తప్పించుకొని వెళ్లడం కుదరదని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు ఉన్న లేకపోయినా ఈ కెమెరాలు వాహనాల మీద నిఘా అనునిత్యం ఉంటుందని అన్నారు. అలాగే సిగ్నల్ జంప్ చేస్తే వెంటనే చలానా, అలాగే హెల్మెట్ లేకపోయినా, త్రిబుల్ రైడింగ్ చేసిన, నో పార్కింగ్లో వాహనం పెట్టిన,ఆటోలో ఎక్కువమంది ప్రయాణించిన, వాహన నెంబర్ ప్లేట్ స్కాన్ చేసి ఆటోమేటిక్ గా ఫైన్ పడుతుందని తెలిపారు. మూడు రోజుల నుంచి ఈ నిబంధనలు అమలులోకి వచ్చినట్లు తెలిపారు. వాహనదారులు తగు జాగ్రత్తలతో తమ వాహనాలను రోడ్డుపై నడపాలని కోరారు.

ఎన్ఎవోబి నిర్వాసితులతో జిల్లా కలెక్టరు సమావేశం

విశాలాంధ్ర-ఎస్.రాయవరం: నేవిల్ బేస్ నిర్వాసితులతో జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ సమావేశం నిర్వహించారు.అనకాపల్లిలో కలెక్టరు కార్యాలయంలో బంగారమ్మపాలెం మత్స్యకారులు పలు డిమాండ్లు ఆమె తెలియజేశారు.నేవి వంతెన గుండా సముద్రంలో వేటకు వేళే విధంగా,ఫిష్ ల్యాండ్ ఏర్పాటు,వాకపాడు వెళ్లడానికి నేవి గేటు అభ్యతరం లేకుండా ఉండాలని కొరారు.అలాగే వెంకటాపురం వద్ద వరహానది పై వంతెన నిర్మాణం చేయాలని కొరారు.మీ సమస్యలు పరిష్కరిస్తామని అంతేకాకుండా నేవి సమస్యల కోసం నేవి అధికారులతో మాట్లాడం జరుగుతదని కలెక్టరు హామీ ఇచ్చారు.ఈ సమావేశం నర్సీపట్నం ఆర్డివో వి.వి.రమణ, తహసీల్ధార్ రమేష్‌బాబు,మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్దం,సర్పంచ్ మైలపల్లి శ్రీనువాసురావు,ఎంపిటిసి మాధవ్,మాజీ సర్పంచ్‌లు కారే కృష్ణ,ఉమ్మిడి రాంబాబు,మాజీ ఎంపిటిసి మైలపల్లి రాజారావు,మైలపల్లి సత్తిరాజు,బంగారి తదితరులు పాల్గొన్నారు. ...

చిరు వ్యాపారులకు ఉద్యమ ఆధార్ కార్డు తప్పనిసరి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : చిరు వ్యాపారులకు , కుటీర పరిశ్రమలు కొత్తగా పెట్టుకున్న వారికి , ఇదివరకే ఉన్నవారికి తప్పని సరిగా ఉద్యమ ఆధార్ కార్డు ఉండాలని ఎంపీడీవో బి చిన్నారావు అన్నారు . సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాల సహాయకులకు , స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉద్యమ ఆధార్ కార్డు నమోదుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . ఈ శిక్షణను జిల్లా పరిశ్రమలు అధికారి ఏం హేమనీప్రియదర్శిని పాల్గొని శిక్షణ ఇచ్చారు . ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో బి చిన్నారావు మాట్లాడుతూ ఉద్యమ ఆధార్ కార్డు చిరు వ్యాపారులకు ఒక గుర్తింపు కార్డు అన్నారు . కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలకు బ్యాంకులలో రుణాలు పొందాలంటే తప్పని సరిగా ఉద్యమ ఆధార్ కార్డు ఉండాలన్నారు . ఉద్యమ కార్డ్ కు కావలసిన డాక్యుమెంట్ లు ఆధార్ కార్డు , పాన్ కార్డు , బ్యాంక్ పాస్ బుక్ , ఫోన్ కి ఆధార్ నెంబర్ లింక్ అయ్యి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో ఏఎంఎస్ ప్రెసిడెంట్ ఎస్ శివలక్ష్మి సెక్రటరీ అనురాధ , ఏపిఎం ఎస్ శ్రీనివాసరావు , సీసీలు నాగరాజు , సరోజినీ , రాంబాబు , దేముడు రాజరమేష్ బాబు , మహేష్ , భవాని , అధిక సంఖ్యలో విఓఏలు పాల్గొన్నారు .

టి.అర్జాపురం లో లేగదూడల ప్రదర్శన

విశాలాంధ్ర-రావికమతం : జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రావికమతం మండలం టి.అర్జాపురం లో సోమవారం లేగ దూడల భారీ ప్రదర్శన నిర్వహించా రు. తట్టబంద ఇంచార్జ్ పశువైద్యాధికారి నూకేశ్వరరావు పర్యవేక్షణ లో స్థానిక పశు సంవర్ధక సహాయకులు కొప్పుల ప్రసాద్,గోపాల మిత్ర రాజాన శ్రీను, అద్దేపల్లి శ్రీను,రమేష్ నాయుడు తదిత రులు సహకారం తో జరిగిన ఈ కార్యక్ర మాన్ని ఎ.డి.డా. నరేష్, డా. దుర్గాప్ర సాద్, పశుగణాభివ ృద్ధి సంస్థ కార్యనిర్వ హణ నోడల్ ఆఫీసర్ డా.సౌజన్య, చిన్న, సీతిన రాము ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆడపెయ్యలు పుట్టించే లింగ నిర్ధారిత వీర్య నాళికలు వినియోగం పై పాడి రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పించే ఉద్దేశంతో మేలు జాతి లేగ దూడల ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు నిర్వా హకులు తెలిపారు. జెర్సీ, హెచ్ఎఫ్, ముర్ర, ఒంగోలు, వంటి వివిధ జాతులకు చెందిన 53 పెయ్యలను ప్రదర్శించారు. ఆడపెయ్యల పుట్టించే వీర్యనాళికల తో పుట్టిన పెయ్యలను ప్రత్యేకంగా రైతులు ఆసక్తి తో తిలకించా రు.దేశవాళీ జాతి పెయ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం ఎ.డి.డా.నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వివిధ పథకా లను ఉపయోగించుకొని పాడి రైతులు లబ్ధి పొందాలన్నారు. కొత్తకోట, చోద్యం, తంగేడు, పశు వైద్యులు బాలతేజ, సురేష్, ప్రతాప్ తదితరులు న్యాయనిరే?తలు గా వ్యవహరించి మూడు ఉత్తమ లేగ దూడలను ఎంపిక చేసి బహుమ తులు అందజేశారు. సంచార పశు వైద్య సేవలపై తంగేడు పశు వైద్యాధికారి ప్రతాప్ లేగదూడల పెంపకం, యాజమా న్యం పద్ధతులపై అవగాహన కల్పించా రు. ఆడపెయ్యలను పుట్టించే కృత్రిమ గర్భధారణ వీర్య నాళికల సాంకేతికతను తెలియజేసి వాటి సక్రమ వినియోగంపై డాక్టర్ సురేష్ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రదర్శన లో పాల్గొన్న లేగ దూడలకు అన్నింటికి బలవర్ధక మందులు, నట్టల నివారణ, మినరల్ మిక్సర్ మందులను ఉచితంగా అందజేశారు. లేగ దూడల ప్రదర్శనలో జాతి లక్షణాలు వయసుకు తగ్గ బరువు ఆరోగ్య లక్షణాల ఆధారంగా మరో ముగ్గురు పాడి రైతులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా మత్సా గణేష్, రెండవ బహుమతి మరిశా నాయుడు, మూడవ బహుమతి సింగారపు ఈశ్వరమ్మ లకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది అప్పల నాయుడు,శివ, ప్రసాద్, ఆశ, క ృష?, రామునాయుడు,దేవుడు, రాజు మరియు 45 మంది పాడిరైతులు పాల్గొన్నారు.

సిపిఎం నేత అప్పలరాజుకు మద్ధతుగా సిపిఎం,వామపక్షలు నిరసన

బంద్ జరగకుండా పోలీసులు ప్రయత్నం

విశాలాంధ్ర-ఎస్.రాయవరం: సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గం సభ్యుడు ఎం.అప్పలరాజు పై పిడి యాక్ట్ నమోదు చేసి అరెస్ట్ చేయడంతో సిపిఎం మరియు మిగతా వామపక్షలు బంద్ కు పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం అడ్డురోడ్డు జంక్షన్‌లో బంద్‌కు సహకరించాలని మండల సిపిఎం కార్యదర్శి ఎం.సత్యనారాయణ వచ్చిన సమయంలో స్థానిక పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని యస్.రాయరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోలీస్ 30 యాక్ట్ అమలలో ఉందని ఎటువంటి నిరసనలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు.నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనువాసురావు ఆధ్వర్యంలో భారీ బందోబస్త ఏర్పాటు చేశారు.కొద్దిసేపు తరువాత సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అప్పలరాజు తల్లి లక్ష్మమ్మ తో పాటు కుటుంబం సభ్యులు పలువురు కార్యకర్తలు నిరసన చేస్తున్నవారి అడ్డురోడ్డు పాత రోడ్డు జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు.దీనితో వారు పిడి యాక్ట్ రద్దు చేయాలని అప్పల రాజును తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పై పోరాటం చేసే వారిపై ఇటువంటి యాక్ట్‌లు పెట్టడం ఎక్కడలేదని జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు అన్నారు.నిరసన తెలిపేవారిని పోలీసులు బలవంతంగా తీసుకొని వెళే సమయంలో కొద్దిసేపు తొపులాట జరిగింది.వ్యాన్‌లుపై యస్.రాయవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ నిరసనకు సిపిఐ నాయకుడు బి.బాబుజీ మద్ధతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు,ఐద్వా జిల్లా నాయకురాలు వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు. అరెస్ట్ చేసినవారి పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్య దర్శి వి.శ్రీనువాసురావు:ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్‌లో ఉన్న కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం,జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు,జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు,మండల కార్యదర్శి సత్యనారాయణ తదితరులను పరామర్శించారు.

సీసీ కెమెరాల ద్వారా వాహనాలకు అపరాధ రుసుం : సిఐ జి. అప్పన్న

విశాలాంధ్ర-పాయకరావుపేట: జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలకు అపరాధ రుసుం విధించనున్నట్లు సీఐ జి. అప్పన్న తెలిపారు. సిగ్నల్ జంప్ అయినా, త్రిబుల్ రైడింగ్ అయినా, హెల్మెట్ పెట్టుకోకుండా వెళ్లినా, ఆటోలో ఓవర్ లోడ్ పాసింజర్ ఎక్కించినా, ఓవర్ స్పీడ్ తో వెళ్లినా, కెమెరాలు ఆటోమేటిక్ గ నెంబర్ ప్లేట్ ని గుర్తించి అపరాధ రుసుం విధించబడుతుందని తెలిపారు. పోలీసుల ప్రమేయం లేకుండా ఫైన్లు విధించబడతాయని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ అప్పన్న కోరారు.

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలి.

ఈవో ఎస్.వి.వి.సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర-చోడవరం : వైకుంఠ, ముక్కోటి ఏకాదశి సందర్భేగా వైష?వాలయాలలో నిర్వహించే ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహణ ఏర్పాట్లు సక్రమంగా చూడాలని ఈ.వో ఎస్.వి.వి. సత్యనారాయణమూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. భక్తుల రద్దీని ద ృష్టిలో పెట్టుకొని తగినన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా ఆలయ నిర్వహణ కమిటీలకు సూచించారు. ఆలయాల్లో భద్రతా చర్యలు పై నిర్వహణ కమిటీలు బాధ్యత వహించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

మోదకొండమ్మకు 20వేల విరాళం

విశాలాంధ్ర - వి. మాడుగుల: మండలంలో ఎం.కోడూరు గ్రామ దేవత శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి భాగంలో వంటసామాగ్రి నిల్వ చేసేందుకు వంటషెడ్ నిర్మాణం నిమిత్తం ఎం.కే. వల్లాపురం గ్రామానికి చెందిన కీ.శే. కరణం గంగు నాయుడు, కొండమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు కరణం రాము, వెంకటలక్ష్మి దంపతులు 20వేల రూపాయలు విరాళంగా ఆలయ చైర్మన్ గ్రామ సర్పంచ్, గొల్లవిల్లి సంజీవరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు, ఆలయ పూజారి భారతి, శ్రీనివాస్, సేనాపతి గణేష్, సీరా అప్పలనాయుడు పాల్గొన్నారు.



దాసరయ్యపాలెంలో దాహం కేకలు...

విశాలాంధ్ర-రావికమతం : మండలం లో దాసరయ్యపాలెం లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్వాహకం కారణం గా గ్రామస్తులకు ఈ దుస్థితి వచ్చింది. గ్రామ సరి హద్దులలో విద్యుత్ స్తంబాలు మార్పి డి తో తాగునీటి పైపులైన్ మరమ్మత్తు లకు గురియ్యాయి. పంచాయతీ అధికా రులకు కనీస సమాచారం ఇవ్వకుండా విద్యుత్ స్తంబాలు మార్పులు కోసం తవ్విన గోతులలో తాగు నీటి పైపులు ఉండటం గమనించక పోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు ఆరోపించారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి పైప్ లైన్ కు మర్మత్తులు చేపట్టి తాగు నీటి సరఫరా చేయాలని కోరుతున్నారు..

స్మశానంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను బయటకు తరలించాలి

విశాలాంధ్ర-అనకాపల్లి: మునగపాక మండలం తోటాడ స్మశాన వాటిక లో ఉన్న డంపింగ్ యార్డ్ ను బయటకు తరలించాలని గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తోటాడ గ్రామంలో ఉన్న స్మశాన వాటికలో 23 కులాలు శతాబ్దాలుగా ఉపయోగించుకుంటున్నాయి. గత పది సంవత్సరాలుగా రుద్ర భూమిలో తోటాడ, గవర్ల అనకాపల్లి గ్రామాలలో ఉన్న చెత్తను ఇక్కడే వేయడం ప్రారంభించారు. నేడు అది భారీ ఎత్తున డంపింగ్ యార్డ్ లాగా మారిపోయింది. అక్కడే సంపద కేంద్రం నిర్మించడం అధికారులు చేశారని కలెక్టర్ ద ృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. ప్రజలు అలవాట్లలో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో క స్మశాన వాటికను క్రమంగా ఆక్రమించడం, చెత్తతో నిండిపోవడం జరుగుతుంది. చెత్తను రీసైక్లింగ్ చేసే ప్రాసెస్ లేకపోవడంతో చెత్త పెద్దపెద్ద కుప్పలుగా ఏర్పడింది. వివిధ కులాలు వారు నిర్వహించే అంతిమయాత్ర, దహన సంస్కారం, పూజలు నిర్వహించు క్రతు క్రతువు నిర్వహించేటప్పుడు దుర్వాసన వెదజల్లడంతో కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతుందని కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. వెంటనే డంపింగ్ యార్డ నుు వేరే చోటికి తరలించి ఆదుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆదారి ప్రసాద్, పొలమరశెట్టి నాగేశ్వరరావు (మాజీ సర్పంచ్), కోయిలాడ జగదీష్, సూరిశెట్టి సూరిబాబు, అనకాపల్లి లోవరాజు, దేశెట్టి నానాజీ, నాగాల అప్పారావు కలెక్టర్ కు ఫిర్యాదు ను అందజేశారు.

తెలంగాణలో గవర కులం తొలగింపుపై పోరాటం

విశాలాంధ్ర-మునగపాక:తెలంగాణలో 26 కులాల్లో మన గవర కులాన్ని కూడా తొలగించడం వల్ల వాళ్ల పిల్లలు ఏ విధంగా ముఖ్యంగా విద్యారంగంలో ఎన్ని ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని రాతపూర్వకంగా ఇటు గౌరీ సేవా సంఘం హైదరాబాద్ తరఫున వరల్డ్ వైడ్ గవర హెల్పింగ్ నీడ్స్ జేఏసీ తరఫున కిషోర్ కుమార్ కర్రి జనరల్ సెక్రెటరీ శ్రీ గౌరీ సేవా సంఘం హైదరాబాద్ మరియు ఫౌండర్ ఆఫ్ వరల్డ్ వైడ్ గవర హెల్ప్ నీడ్ జేఏసీ తరుపున కాండ్రేగుల చందు కి%ళి% వర్కింగ్ ప్రెసిడెంట్ నేషనల్ బీసీ వెలేర్ అసోసియేషన్%రి% సోమవారం రిప్రజెంటేషన్ ఇవ్వగా ఈ లెటర్ ని నేషనల్ ఓబీసీ ప్రెసిడెంట్ ఆర్ క ృష?య్యకి కాండ్రేగుల చందు ఈ యొక్క సమస్యలను వివరిస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా దీనిపై బలంగా పోరాటం కూడా చేద్దామని ఆయన మనకు హామీ ఇవ్వడం జరిగింది.రాను రోజుల్లో దీన్ని ముందుకు తీసుకుపోవడానికి ఆయన ప్రణాళికను కూడా సిద్ధం చేస్తానని చెప్పారు.పోరాటయోధుడు ఆర్. క ృష?య్యకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వర్కింగ్ ప్రెసిడెంట్ నేషనల్ బిసి వెలేర్ అసోసియేషన్ కాండ్రేగుల చందు తెలిపారు.